విలేకరులు కావలెను

పవర్ జాతీయ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఆసక్తి కలవారు, అనుభవం కలవారుసంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది

ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్

90004 88885



Dr.PRK

# పవర్

పోరాడితే పోయెదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప



రామకృష్ణ హాస్పిటల్స్

పక్షవాతం, డిస్క్ సమస్యలు, నడుమునొప్పి, మెడ నొప్పులకు పూర్తి చికిత్స కలదు. నిరుపేదలకు ఉచిత వైద్యం



రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ

సెల్: 9849485100



సంపుటి : 01 సంచిక : 330 | మంగళవారం 1 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 4


# వెయ్యి రోజుల ప్రజా ప్రభుత్వ పాలనపై చర్చకు రండి

- మూసారాంబాగ్ వద్ద కొత్త బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి
- పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేనిది రెండేళ్లలో చేసి చూపించామన్న సీఎం
- కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని తీవ్ర ఆరోపణ
- ప్రతి నెలా 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని వెల్లడి



హైదరాబాద్, పవర్ న్యూస్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట - మూసారాంబాగ్ వద్ద మూసీ నదిపై నూతనంగా నిర్మించిన వంతెనను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పదేళ్ల పాలనలో సాధ్యం కాని పనులను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే పూర్తి చేసి చూపిందని పేర్కొన్నారు.వర్షం వస్తే మునిగిపోయే పాత వంతెన స్థానంలో నూతన వంతెనను నిర్మించాలని పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు ఆలోచించలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో సరైన ప్రభుత్వ కార్యాలయాలు లేవని, స్థానిక ప్రజల సౌకర్యార్థం ఇక్కడ ప్రభుత్వ భవనాలను నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా, 10 ఎకరాల స్థలంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని ప్రకటించారు. బతుకమ్మ కుంట కబ్జాకు పాల్పడుతున్న వారి వెనుక ఎవరి హస్తముందో ప్రజలు గమనించాలని ఆయన కోరారు.తాము బాధ్యతలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని, కనీసం ఏడో తేదీ వచ్చినా ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేని దయనీయ స్థితి నెలకొని ఉండేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

ఉమ్మడి రాష్ట్రంలో పాలించిన 16 మంది ముఖ్యమంత్రులు కలిసి కేవలం రూ. 70 వేల కోట్లు అప్పు చేస్తే, కేసీఆర్ ఒక్కరే తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8.11 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు.

# పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**ప్రజాసేవే ఊపిరిగా.. పరకాల వికాసమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీనియర్ నాయకుడు**

– డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ (ఛైర్మన్, పవర్ దినపత్రిక)

(పరకాల -- ప్రత్యేక ప్రతినిధి):

ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో తనదైన చెరగని ముద్ర వేసి, సుదీర్ఘ అనుభవంతో నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించే అనుభవజ్ఞులైన ప్రజా నాయకుడు, పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా పవర్ దినపత్రిక ఛైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గారు వారికి ప్రత్యేకంగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 4 సార్లు శాసనసభ్యుడిగా (మీూా) గెలిచి, అసెంబ్లీలో ప్రజల గొంతుకగా మారిన రేవూరి ప్రకాష్ రెడ్డి గారి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం నేటితరం నాయకులకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు.

**రేవూరి గారి నాయకత్వాన్ని అభినందించిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ:**

**సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం:**

శాసనసభ్యుడిగా దశాబ్దాల అనుభవం కలిగిన రేవూరి ప్రకాష్ రెడ్డి గారు చట్టసభల్లో సభ నియమావళిపై సంపూర్ణ పట్టున్న సీనియర్ నాయకుడని, పరకాల నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీ వేదికగా గట్టిగా వినిపిస్తూ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు.

**ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం:**

ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవడం రేవూరి గారి ప్రత్యేకత అని, నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా 'నేనున్నానంటూ' క్షేత్రస్థాయిలో పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

**అభివృద్ధి పథంలో పరకాల:**

పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచడమే ధ్యేయంగా ఎమ్మెల్యే రేవూరి గారు పనిచేస్తున్నారని, రహదారుల అభివృద్ధి, సాగునీరు మరియు తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పేర్కొన్నారు.




**పేదప్రజలకు నిరంతర అండ:**

పేద విద్యార్థుల చదువులకు, నిరుపేదల వైద్య అత్యవసరాలకు తనవంతు సాయమందిస్తూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్న మహోన్నత వ్యక్తి రేవూరి గారని కొనియాడారు.

**కార్యకర్తలకు నిండైన అండ:**

పదవులు ఉన్నా లేకున్నా నిరాడంబరంగా ఉంటూ, సామాన్య కార్యకర్తను సహితం పేరుపేరునా పలకరిస్తూ ఎల్లవేళలా ధైర్యాన్నిచ్చే కొండంత అండగా నిలుస్తున్నారన్నారు. విలువలతో కూడిన రాజకీయాలకు, సమర్థవంతమైన నాయకత్వానికి నిలువెత్తు రూపమైన శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, పరిపూర్ణ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని, పరకాల నియోజకవర్గాన్ని మరిన్ని అభివృద్ధి శిఖరాలకు చేర్చాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గారు హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ



## హైదరాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం

**100 ఎకరాల భూమిని ఇవ్వనున్న రాష్ట్ర ప్రభుత్వం**
**నిర్మాణ, నిర్వహణ ఖర్చులను భరించనున్న బీసీసీఐ**
**డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు సన్నాహాలు**

హైదరాబాద్, పవర్ న్యూస్

హైదరాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచస్థాయి క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఆయన ఆదేశాలతో అధికారులు ఇప్పటికే అనువైన స్థలం కోసం అన్వేషణ ప్రారంభించారు. అంతా అనుకున్నట్టు జరిగితే ఈ ఏడాది డిసెంబర్‌లో ఈ భారీ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# హుస్నాబాద్‌ను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్**



కరీంనగర్, పవర్‌న్యూస్

హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో విద్యాసంస్థల ఏర్పాటుతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.కోహెడ మండలం తంగళ్లపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, సైదాపూర్‌లో మరో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. భీమదేవరపల్లి మండలంలో నవోదయ పాఠశాల, చిగురుమామిడి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఎల్కతుర్తిలో బాసర ఐఐఐటీ బ్రాంచ్, హుస్నాబాద్‌లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాసంస్థల అభివృద్ధితో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.



## తెలంగాణలో చురుగ్గా రుతుపవనాలు..

**పలు జిల్లాలకు హెచ్చరిక**
**తెలంగాణలో పలు జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ**
**బంగాళాఖాతం ప్రభావంతో చురుగ్గా రుతుపవనాలు**

హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో పలు జిల్లాలకు 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, దానికి అనుబంధంగా కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన ప్రాంతాల్లో ఓ మోస్తరు వానలు పడతాయని పేర్కొంది. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది.

# బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలకు ఆధారాల్లేవు

**– వరంగల్ అభివృద్ధిపై చర్చకు సిద్ధం**
**– పదేళ్ల పాలనలో చేయనిది రెండున్నరేళ్లలోనే చేసి చూపించాం: ఎమ్మెల్యే నాయిని**
**– అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలు నమ్మొద్దు**




(హనుమకొండ, పవర్): వాస్తవాలు తెలుసుకోకుండా, విషయం లేని ఆరోపణలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని డీసీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌ను విమర్శిస్తే తప్ప పూట గడవదన్నట్టుగా కొందరు నేతలు వ్యవహరిస్తున్నారని, వచ్చీరాని భాషతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.గత ప్రభుత్వాల హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులకు చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలను తెచ్చిన చరిత్ర కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు.వరంగల్ నగరాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి సహకారం అందిస్తున్నారని వెల్లడించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు సుమారు రూ. 5,300 కోట్లు, శాశ్వత తాగునీటి వసతుల కోసం రూ. 550 కోట్లకు పైగా నిధులు కేటాయించామని తెలిపారు. నిజాం కాలం నాటి ఫిల్టర్ బెడ్ల స్థానంలో ఆధునిక వ్యవస్థను ఏర్పాటు చేస్తూ, నీటి పైప్‌లైన్ల సామర్థ్యాన్ని పెంచుతున్నామని పేర్కొన్నారు.

పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎయిర్‌పోర్ట్‌కు కనీసం అనుమతులు కూడా తీసుకురాలేకపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే అనుమతులతో పాటు భూసేకరణకు నిధులు కేటాయించిందని వివరించారు. ఔటర్ రింగ్‌రోడ్డు భూసేకరణను వేగవంతం చేశామని, ఐటీఐ కళాశాల అభివృద్ధికి రూ. 25 కోట్లు, పాలిటెక్నిక్ కళాశాలకు నిధులు తెచ్చామని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి భూసేకరణ చేపట్టి విభజన హామీకి జీవం పోశామని తెలిపారు.

కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వచ్చే సీజనల్ రాజకీయ నాయకులను ప్రజలు నమ్మవద్దని కోరారు. గత పదేళ్ల పాలనకు, కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనకు మధ్య జరిగిన అభివృద్ధిపై ప్రతిపక్ష నేతలు చర్చకు రావాలని సవాల్ విసిరారు.ఈ సమావేశంలో టీఆర్ఎసి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు జక్కుల రవీందర్, పోతుల శ్రీమాన్, గుంటి శ్రీనివాస్, మామిళ్ల రాజు, నెక్కొండ కిషన్, జిల్లా నాయకులు బంకా సరళ, బంకా సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు, తోట రాజ్‌కుమార్, పెరుమాండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# వేయి స్తంభాల దేవాలయంలో ఎమ్మెల్యే నాయిని దంపతుల ప్రత్యేక పూజలు

**శ్రావణ సోమవారం సందర్భంగా రుద్రాభిషేకం, ఉద్దిష్ట గణపతికి పంచామృతాభిషేకం**
**ఆలయ ప్రాంగణంలో గార్డెన్ అభివృద్ధి అభినందనీయం: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**





(హనుమకొండ – పవర్): శ్రావణ బహుళ తృతీయ సోమవారం, సంకట చతుర్థిని పురస్కరించుకుని హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, శ్రీమతి నీలిమ దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.బ్రహ్మ ముహూర్తంలో నిర్వహించిన సుప్రభాత సేవ, మంగళవాయిద్య సేవల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు ఉద్దిష్ట గణపతికి ఆవుపాలు, పెరుగు, పంచామృతాలతో శ్రద్ధాభక్తులతో అభిషేకం చేశారు. సర్వగ్రహ దోష నివారణ కలగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ గణనాథునికి ప్రత్యేక పూజలు, నీరాజనం, మంత్రపుష్పాలు సమర్పించారు. శివునికి ప్రీతికరమైన సోమవారం కావడంతో రుద్రాభిషేకం, రుద్రాధ్యాయం నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నాట్య మండపంలో ప్రధాన అర్చకులు, నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు.

?ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ సంబంధిత శాఖల సహకారంతో చారిత్రక వేయి స్తంభాల దేవాలయం దినదినాభివృద్ధి చెందుతుండటం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. ఆలయం చుట్టూ ఆహ్లాదకరంగా గార్డెన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ పనులు పూర్తయితే పచ్చని చెట్ల మధ్య భక్తులు ప్రశాంత వాతావరణంలో సేదతీరే అవకాశం కలుగుతుందని అన్నారు. గార్డెన్ నిర్వహణను కూడా నిరంతరం మెరుగ్గా చేపట్టాలని అధికారులకు, ఆలయ నిర్వాహకులకు సూచించారు.కాగా, శ్రావణ తృతీయ సోమవారం సందర్భంగా శివభక్తులు, దాతల సహకారంతో పేద భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుద్ర సేవా సమితి సభ్యులు పులి రజనీకాంత్, వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

## మహబూబాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు!

**కేసముద్రంలో రూ.1.90 కోట్లతో నిర్మించిన 33/11 KV విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం**






(కేసముద్రం – పవర్): మహబూబాబాద్ జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ఈ పర్యటనలో భాగంగా కేసముద్రంలో రూ.1.90 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 ఖ‌ు విద్యుత్ సబ్ స్టేషన్‌ను సహచర మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) గారితో కలిసి మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా కేసముద్రం మండలంలో మున్సిపాలిటీ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీటితో పాటు ఇనుగుర్తి, సీరోలు, దంతాలపల్లి తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణాలకు సంబంధించిన శిలాఫలకాలను మంత్రులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, మురళీ నాయక్, కే.ఎల్. నాగరాజు, జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రజాపాలన లక్ష్యం**





(నల్లబెల్లి – పవర్): నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన మాసంపెల్లి వనజ – అఖిల్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ దొంతి మాధవరెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్కడ రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమేనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం యొక్క గృహ కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

## పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు రూ.1.05 కోట్ల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**262 మంది బాధితులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**
**పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత: ఎమ్మెల్యే**



(పాలకుర్తి – పవర్): పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) చెక్కులను పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 262 మంది లబ్ధిదారులకు రూ.1,05,54,100 (కోటి 5 లక్షల 54 వేల వంద రూపాయలు) విలువైన చెక్కులను ప్రజాప్రతినిధుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ... పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య చికిత్స కోసం అప్పులపాలు కాకుండా ఆదుకోవడమే ముఖ్యమంత్రి సహాయనిధి ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఖరీదైన వైద్య చికిత్స అవసరమైన కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోజాగా నిలుస్తోందని, ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి బాధితుడికి సీఎం సహాయనిధి అందేలా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా దరఖాస్తులను నిరంతరం పరిశీలించి వేగంగా మంజూరు చేయిస్తున్నామని వివరించారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటు అందిందని ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, వివిధ మండలాల నుండి వచ్చిన లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# ఖర్గే గారిపై కులవివక్షకు పాల్పడిన వారిపై SC/ST అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

### వరంగల్ సీపీని కలిసి కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ వినతి



**వరంగల్, ఆగస్టు 31:**
ఉత్తరాఖండ్ హల్దీనివా లో చోటుచేసుకున్న కులవివక్షకు సంబంధించిన ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులు ఈరోజు వరంగల్ పోలీస్ కమిషనర్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు ఆరూరి సాంబయ్య గారు, వరంగల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తదితరులు సీపీ గారిని కలిసి, కులం పేరుతో అవమానించడం, వివక్ష చూపడం వంటి చర్యలను తీవ్రంగా ఖండించారు.

**కులవివక్షపై డాక్టర్ రామకృష్ణ తీవ్ర ఆగ్రహం**

డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన గౌరవం కల్పించిందని, కులం ఆధారంగా ఒక వ్యక్తిని అవమానించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఇటువంటి ఘటనలను సాధారణ రాజకీయ వివాదాలుగా చూడకుండా, సమగ్రంగా విచారణ జరిపి బాధ్యులపై SC/ST (Prevention of Atrocities) Act కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

**బీజేపీ--ఆర్ఎస్ఎస్ కుల, మత రాజకీయాలను విడనాడాలి**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా కులవివక్ష, అంటరానితనం వంటి ఆలోచనలు కొనసాగడం అత్యంత బాధాకరమని డాక్టర్ రామకృష్ణ అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.ప్రజలకు ఉద్యోగాలు, విద్య, అభివృద్ధి, సామాజిక న్యాయం గురించి సమాధానం చెప్పాల్సిన బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ప్రజల మధ్య కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం మనకు సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం అనే విలువలను అందించిందని, వాటిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు."కులం పేరుతో ఎవరినైనా అవమానించడం రాజ్యాంగ విరుద్ధం. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యనైనా కాంగ్రెస్ పార్టీ చట్టపరంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటుంది. కులవివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది" అని డాక్టర్ రామకృష్ణ స్పష్టం చేశారు.బాధితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ తరపున పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులు చిరంజీవి, అశోక్, శ్వేతా, రవి, రాజభద్రేయ్యా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విష్ణువు గ్రామంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### అన్ని విధాలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా



**(పాలకుర్తి - పవర్):**
పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం విష్ణూర్ గ్రామంలో ఇటీవల జరిగిన పలు విచారకర సంఘటనల నేపథ్యంలో బాధిత కుటుంబాలను పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పరామర్శించి వారికి కొండంత ధైర్యాన్ని చెప్పారు.ముందుగా విష్ణూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి బాలగని రజిత - యకన్న గార్ల తండ్రి శ్రీ సత్తయ్య గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు కుటుంబ సభ్యులను పరామర్శించి సత్తయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన శ్రీ కన్నా భిక్షపతి గారు తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలపాలై నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, ఆయనను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు నేరుగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.
తదుపరి విష్ణూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ బాలగని రాజు గారి కుమారుడు ప్రకాష్ ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు పరామర్శించారు. ప్రకాష్ మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, రాజు గారితో పాటు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని ఓదార్పు పలుకుతూ, కుటుంబానికి పార్టీ మరియు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లు కూల్చి.. నిరుపేదలను అప్పులపాలు చేసిన అధికారులు

### 4 ఏళ్లు దాటినా అందని పెండింగ్ బిల్లులు

### బాధితులకు న్యాయం చేయకపోతే పోరాటం తప్పదు: తెలంగాణ ఉద్యమకారుల హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం




**(ఆత్మకూర్ - పవర్):**
ఆత్మకూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు వచ్చాయి. ఆత్మకూర్ గ్రామం నుండి కామారం వెళ్లే ప్రధాన రహదారి వెడల్పు పనుల్లో భాగంగా 2022లో (సుమారు 4 ఏళ్ల క్రితం) ఇళ్లను కోల్పోయిన బాధితులు ప్రజావాణికి హాజరై ఆత్మకూరు ఎంపీడీవో గారికి వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ... రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయినప్పుడు తామే స్వయంగా అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నామని తెలిపారు. అప్పట్లో ఇళ్ల నిర్మాణానికి తగిన బిల్లులు ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారని, అయితే కొందరికి మాత్రమే బిల్లులు వచ్చాయని, మరికొందరికి నేటికీ ఒక్క రూపాయి కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు రాకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో అప్పులపాలై రోడ్డున పడ్డామని వాపోయారు.
?ఈ విషయంపై బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుల హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ... రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇళ్లు మంజూరు చేసి, నాలుగేళ్లు గడుస్తున్నా బిల్లులు ఇవ్వకపోవడం అత్యంత శోచనీయమని మండిపడ్డారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గారు మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధితులకు తగిన న్యాయం చేయాలని, రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధితుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.
?వినతిపత్రాలను స్వీకరించిన ఎంపీడీవో గారు బాధితుల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇళ్లు కోల్పోయిన బాధితులు వెంకటరమణ, బగ్గి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# ఖైదీలు, చిన్నారులకు న్యాయ సహాయంపై ప్రత్యేక దృష్టి

### మామునూరు ఓపెన్ ఎయిర్ జైలు, చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూట్‌లో తనిఖీ

### డీఎల్ఎస్ఏ కార్యదర్శి కందుకూరి పూజ



**(వరంగల్ - పవర్):**
ఖైదీలు, చిన్నారులకు అందుతున్న న్యాయ సహాయం మరియు ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి, న్యాయమూర్తి కందుకూరి పూజ సూచించారు. సోమవారం ఆమె మామునూరు ఓపెన్ ఎయిర్ జైలుతో పాటు న్యూ లైఫ్ సొసైటీ చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూట్‌ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ముందుగా మామునూరు జైలులోని లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను (న్యాయ సహాయ కేంద్రం) సందర్శించిన డీఎల్ఎస్ఏ కార్యదర్శి, ఖైదీలకు అందుతున్న ఉచిత న్యాయ సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్యారక్‌లు, వసతి ప్రాంగణాలను తనిఖీ చేసి ఖైదీలతో నేరుగా మాట్లాడారు. వారి కేసుల పురోగతి, ఎదుర్కొంటున్న న్యాయపరమైన చిక్కులు, అవసరమైన ఉచిత న్యాయ సహాయంపై ఆరా తీశారు.అనంతరం న్యూ లైఫ్ సొసైటీ చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూట్‌ను సందర్శించి చిన్నారుల రికార్డులను, నివాస గదులను పరిశీలించారు. అక్కడ కల్పిస్తున్న వసతి, పరిశుభ్రత, భద్రత మరియు ఆహార సదుపాయాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా చూడాలని ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులను ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కళా సాగర్, జైలర్లు పూర్ణచందర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పి. శ్రీనివాసరావు, న్యూ లైఫ్ సొసైటీ నిర్వాహకురాలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# మహేంద్ర భట్‌పై ఎస్సి, ఎస్‌టి యాక్టు కింద చర్యలు తీసుకోవాలి




**వరంగల్, ఆగస్టు 31 (పవర్ న్యూస్)**
టిపీసీసీ ఎస్సి విభాగం రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ మరియు వరంగల్ జిల్లా ఎస్సి విభాగం చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయిబాబాకు ఉత్తరఖండ్ రాష్ట్ర బీజెపి అధ్యక్షులు మహేంద్ర భట్ పై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని పిటిషన్ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హల్ద్వాని రామ్ లీలా మైదానం బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం 10/08/2026 రోజున పాల్గొన్న ప్రదేశంలో శుద్ధికరణ పేరుతో హవాన్/ యజ్ఞం నిర్వహించినట్లు వార్త నివేదికలు వెల్లడించాయి. అందుకుగాను దళితుడు అనే నెపంతో కించపరచడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సూరారపు నిరంజన్, మల్లెపాక సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దామర ప్రశాంత్, మాజీ సర్పంచ్, జిల్లా నాయకులు సాయికుమార్, ల్యాబర్తి గ్రామ ఎస్సీ సెల్ కార్యదర్శి కాకర్ల ఎల్లయ్య, ఇల్లంద గ్రామ కాంగ్రెస్ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.





## రాహుల్ గాంధీ గారిపై పెట్టిన వివక్షపూరిత FIRను వెంటనే రద్దు చేయాలి

### ఖర్గే గారి సభా ప్రాంగణాన్ని గంగాజలంతో శుద్ధి చేసిన బీజేపీ--ఆర్ఎస్ఎస్ నాయకులపై FIR నమోదు చేయాలి

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**హనుమకొండ జిల్లా ఆగస్ట్ 31 :** డీసీసీ అధ్యక్షులు శ్రీ ఇనుగాల వెంకట్రామిరెడ్డి గారి ఆదేశాల మేరకు, రాహుల్ గాంధీ గారిపై నమోదైన వివక్షపూరిత FIRను నిరసిస్తూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి హనుమకొండ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, రహదారి నిర్బంధం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గారిపై పెట్టిన FIRను వెంటనే రద్దు చేయాలని, ఖర్గే గారి సభా ప్రాంగణాన్ని గంగాజలంతో శుద్ధి చేసిన బీజేపీ--ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తులపై FIR నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల మాట్లాడుతూ దళితులు, అణగారిన వర్గాలు, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారిపై వివక్షపూరితంగా FIR నమోదు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.దళితులు, బలహీన వర్గాలు మరియు సామాజికంగా వెనుకబడిన ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం రాహుల్ గాంధీ గారు బలంగా మాట్లాడుతున్నందుకే ఆయనను రాజకీయ కక్షతో లక్ష్యంగా చేసుకుని వివక్షపూరితంగా FIR నమోదు చేశారని ఆరోపించారు.అదే సమయంలో, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే గారు పాల్గొన్న కార్యక్రమం జరిగిన సభా ప్రాంగణాన్ని బీజేపీ--ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తులు గంగాజలంతో శుద్ధి చేయడం ద్వారా దళితుల పట్ల తమ కుల వివక్ష భావజాలాన్ని బహిరంగంగా ప్రదర్శించారని అన్నారు. ఈ ఘటనపై FIR నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయం నుంచే డిమాండ్ చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.ఒకవైపు దళితుల హక్కుల కోసం మాట్లాడిన రాహుల్ గాంధీ గారిపై వెంటనే FIR నమోదు చేయడం, మరోవైపు దళితుల పట్ల అవమానకరంగా వ్యవహరించిన బీజేపీ--ఆర్ఎస్ఎస్ వ్యక్తులపై FIR నమోదు చేయకపోవడం చూస్తుంటే పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని అన్నారు."రాహుల్ గాంధీ గారు దళితుల పక్షాన మాట్లాడటం నేరమా? కుల వివక్షకు వ్యతిరేకంగా గళం విప్పడం నేరమా?" అని నాయకులు ప్రశ్నించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మార్కా విజయ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారిపై నమోదైన FIRను తక్షణమే రద్దు చేయాలని, ఖర్గే గారి సభా ప్రాంగణాన్ని గంగాజలంతో శు ద్ధి చేసిన బీజేపీ--ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తులపై వెంటనే FIR నమోదు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు.సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా అండగా ఉంటుందని, దళితులు, బహుజనులు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాడుతామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో డీసీసీ మీడియా కమిటీ చైర్మన్ మార్క విజయ్, లీగల్ సెల్ చైర్మన్ రాజకుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కూరు వెంకటేశ్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు కొంకరి హరీబాబు, డివిజన్ అధ్యక్షులు భీమ వినయ్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, సీనియర్ నాయకులు రహీమున్నీసా తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# Discriminatory FIR Against Rahul Gandhi Must Be Withdrawn Immediately

### FIR Must Be Registered Against BJP–RSS Leaders Who Purified Kharge's Meeting Venue with Ganga Water

### Dr. Ramakrishna Perumandla



**Hanamkonda District, August 31:** As per the directions of DCC President Shri Inugala Venkatram Reddy, the Congress party organized a protest from the Hanamkonda District Congress Party Office to Hanamkonda Chowrastha and conducted a road blockade, condemning the discriminatory FIR registered against Shri Rahul Gandhi. During the protest, the Congress leaders demanded the immediate withdrawal of the FIR against Rahul Gandhi and urged the authorities to register an FIR and take stringent legal action against the BJP–RSS individuals who allegedly purified Shri Mallikarjun Kharge's meeting venue with Ganga water.Speaking on the occasion, senior Congress leader and Chairman of Ramakrishna Charitable Trust, Dr. Ramakrishna Perumandla, strongly condemned the registration of what he described as a discriminatory FIR against Congress leader and Leader of Opposition in the Lok Sabha, Shri Rahul Gandhi, who has consistently fought for Dalits, marginalized communities and social justice.He alleged that Rahul Gandhi was being politically targeted and that the FIR was registered in a discriminatory manner because he has been strongly raising his voice for the rights, dignity and self-respect of Dalits, weaker sections and socially disadvantaged communities.At the same time, he said that individuals associated with the BJP–RSS allegedly purified the venue where Congress National President Shri Mallikarjun Kharge participated in a programme by sprinkling Ganga water, which, he said, amounted to publicly displaying a caste-discriminatory mindset towards Dalits. He stated that the Congress party has been demanding registration of an FIR in this matter since the elections, but no action has been taken so far, which is highly unjust.He questioned the alleged double standards, stating that while an FIR was registered immediately against Rahul Gandhi for speaking for the rights of Dalits, no FIR has been registered against those who allegedly acted in a humiliating and discriminatory manner towards Dalits. This, he said, has created serious doubts among the public about whether the police system is being used for political purposes."Is it a crime for Rahul Gandhi to speak for Dalits? Is it a crime to raise his voice against caste discrimination?" the leaders questioned. They stressed that everyone has a responsibility to protect the values of equality, liberty and social justice embodied in the Constitution and championed by Dr. B.R. Ambedkar.Marka Vijay stated that the Congress leaders demanded the immediate withdrawal of the FIR registered against Rahul Gandhi and called upon the authorities to immediately register an FIR against the BJP–RSS individuals who allegedly purified Shri Mallikarjun Kharge's meeting venue with Ganga water and take stringent legal action against those responsible.Dr. Ramakrishna Perumandla made it clear that the Congress party would not tolerate any act that undermines the dignity and self-respect of Dalits. He stated that the Congress party would continue its fight against caste discrimination and for the protection of the Constitution.He further stated that the Congress party would stand firmly with Rahul Gandhi's struggle for social justice and continue to fight for the rights and dignity of Dalits, Bahujans and marginalized sections of society.The protest was attended by DCC Media Committee Chairman Marka Vijay, Legal Cell Chairman Raj Kumar, Block Congress President Lakshma Reddy, Kuru Venkatesh, INTUC President Konkari Haribabu, Division President Bhima Vinay, former Corporator Nagaraju, senior leader Rahimunnisa, and other Congress party leaders and workers



# రష్మిక ఈజ్ బ్యాక్

## షూటింగ్‌కు సిద్ధం



'పుష్ప' బ్యూటీ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న గాయం నుంచి పూర్తిగా కోలుకున్నారు. తుంటి గాయం కారణంగా కొంతకాలం విశ్రాంతి తీసుకున్న ఆమె త్వరలోనే తిరిగి షూటింగ్‌లలో పాల్గొననున్నట్లు సోషల్ మీడియా ద్వారా తెలిపారు. విశ్రాంతి సమయంలో కుటుంబంతో గడిపిన మధుర క్షణాలను అభిమానులతో పంచుకున్న రష్మిక.. ప్రార్థనలు చేయడం, సినిమాలు చూడటం, పజిల్స్ పూర్తి చేయడం, పెంపుడు జంతువులతో ఆడుకోవడం వంటి ఫొటోలను షేర్ చేశారు. "త్వరలోనే తిరిగి పనిలోకి వెళుతున్నాను. ఈ సమయాన్ని కచ్చితంగా మిస్సవుతాను" అని పేర్కొన్నారు. 'మైసా' సినిమా షూటింగ్ సమయంలో గాయపడిన రష్మిక పూర్తిగా కోలుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఐశ్వర్య రాజేష్‌కు వరుస ఆఫర్లు

## మూడు సినిమాలు లైన్‌లో పెట్టిన హీరోయిన్



'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత తెలుగులో ఐశ్వర్య రాజేష్‌కు గ్యాప్ వస్తుందనుకున్నా, ఆమె వరుస ప్రాజెక్టులతో బిజీ అవుతోంది. నాలుగు నెలల వ్యవధిలో మూడు తెలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ముందుగా సెప్టెంబర్ 11న సుమంత్ హీరోగా నటించిన 'మహేంద్రగిరి వారాహి' విడుదల కానుంది. అనంతరం నాగార్జున ప్రతిష్ఠాత్మక చిత్రం 'కింగ్ 100'లో ఐశ్వర్య కీలక పాత్ర పోషిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 24న విడుదల కానుంది. ఇక రవితేజ హీరోగా హషిత్ గోలి దర్శకత్వంలో తెరకెక్కనున్న కొత్త చిత్రంలోనూ ఐశ్వర్య నటించనున్నట్లు సమాచారం. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాను 2027 జనవరి 14న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో టాలీవుడ్‌లో ఐశ్వర్య రాజేష్ జోరు కొనసాగుతోందని సినీ వర్గాలు అంటున్నాయి.

- సినిమా డెస్క్, ఆంధ్రప్రభ

# రాశీ ఖన్నా హాట్ లుక్..

## ఫ్యాన్స్ ఫిదా

టాలీవుడ్ 'ఊహలు గుసగుసలాడే' భామ రాశీ ఖన్నా సోషల్ మీడియాలో తన గ్లామర్‌తో కుర్రకారును ఆకట్టుకుంటోంది. సినిమాల్లో విజయాలు, పరాజయాలతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో మాత్రం ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటోంది. తాజాగా గ్రీన్ కలర్ మోడరన్ డ్రెస్‌లో అదిరిపోయే ఫోజులిచ్చిన రాశీ, బ్యాక్ ఓపెన్ లుక్‌తో అభిమానులను ఆకట్టుకుంది. ఆమె తాజా ఫొటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నాయి. సినిమాల్లో మరో భారీ హిట్ కోసం ఎదురుచూస్తున్న రాశీకి ఈ గ్లామర్ లుక్ కొత్త అవకాశాలు తెచ్చిపెడుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.




# గ్లామర్‌తో గిలిగింత

## ఆకట్టుకుంటున్న యంగ్ బ్యూటీ పాలక్ తివారీ



యంగ్ బ్యూటీ పాలక్ తివారీ సినిమాల కంటే సోషల్ మీడియా పోస్టులతోనే ఎక్కువగా అభిమానులను ఆకట్టుకుంటోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె షేర్ చేసిన ఫొటోలు, వీడియో క్లిప్ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సంప్రదాయ, ఆధునిక ఫ్యాషన్ శైలిని మేళవిస్తూ పాలక్ ఇచ్చిన స్టైలిష్ ఫోజులు క్షణాల్లో వైరల్ అయ్యాయి. గాజు అద్దంలాంటి మెరిసే లుక్స్‌తో పాలక్ అభిమానులను ఫిదా చేసింది. అయితే చేతులకు గాజులు లేకుండానే గాజుల కాన్సెప్ట్‌తో కూడిన పాటను జత చేస్తూ ఆమె పెట్టిన సరదా క్యాప్షన్ మరింత ఆసక్తికరంగా మారింది. దీంతో నెటిజన్లు కూడా ఫన్నీ కామెంట్లతో స్పందిస్తున్నారు. "గాజులు అని చదివి మొదట కంగనా అనుకున్నాం" , "మరి చేతుల గాజులు ఎక్కడ?" అంటూ సరదాగా కామెంట్లు చేస్తున్నారు. పాలక్ తాజా గ్లామర్ పోస్టులు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# రజినీ-రామ్.. సంక్రాంతికి మాస్ ట్రీట్!

సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో అశ్విత్ మారిముత్తు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ధర్మన్' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కమల్ హాసన్‌కు చెందిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ ప్రాజెక్ట్‌లో టాలీవుడ్ హీరో రామ్ పోతినేని కీలక పాత్రలో నటిస్తున్నారు. రజనీకాంత్‌కు ధీటైన అల్లుడి పాత్రలో, నెగిటివ్ షేడ్స్ ఉన్న పవర్‌ఫుల్ రోల్‌లో రామ్ కనిపించనున్నట్లు టాక్. తాజాగా ఈ చిత్రాన్ని వచ్చే సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారనే ప్రచారం సినీ వర్గాల్లో సాగుతోంది. ఇందుకోసం షూటింగ్‌ను వేగంగా పూర్తి చేసేలా షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే సంక్రాంతి బరిలో చిరంజీవి–బాబీ సినిమా, ఇతర భారీ చిత్రాలు పోటీకి సిద్ధమవుతున్నాయి. ఇప్పుడు రజనీకాంత్ చిత్రం కూడా రేసులోకి వస్తే టాలీవుడ్‌లో పొంగల్ పోరు మరింత రసవత్తరంగా మారనుంది. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో సిమ్రాన్, రాశీ ఖన్నా కీలక పాత్రలు పోషిస్తున్నారు. రజనీకాంత్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్, రామ్ ఎనర్జీతో కూడిన ఈ మామా–అల్లుళ్ల ఈగో వార్ బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమనే అంచనాలు వినిపిస్తున్నాయి.





# బాలయ్య 112లో ఆర్య ఎంట్రీ!

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఎన్‌బీకే 111' చిత్రంతో బిజీగా ఉన్నారు. ఇటీవల షూటింగ్‌లో గాయపడిన బాలయ్య విశ్రాంతి తీసుకుంటూనే పూర్తయిన సన్నివేశాలకు డబ్బింగ్ చెబుతున్నట్లు సమాచారం. పూర్తిగా కోలుకున్న తర్వాత తిరిగి షూటింగ్‌లో పాల్గొననున్నారు. ఇదిలా ఉండగా బాలకృష్ణ తన 112వ చిత్రాన్ని దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో చేయనున్నారు. ఈ సినిమాలో కీలక పాత్ర కోసం తమిళ హీరో ఆర్యను సంప్రదిస్తున్నట్లు టాక్. ఆయన పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించే అవకాశం ఉందని సమాచారం. బాలయ్యను మాస్ అవతారంలో చూపిస్తూ ఫ్యామిలీ ఎమోషన్స్‌కు ప్రాధాన్యం ఇచ్చేలా కొరటాల కథను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.